సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 12, నవంబర్ 2024 పేజీలు - 8

# గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను

మిగతా 2లో

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై

# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులే మండలాల ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తుండడం, అలాగే సంబంధిత ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వారి డివిజన్ల పరిధిలోకి వచ్చే ఫిర్యాదులకు సంబంధించిన పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఆయా మండలాల అధికారులతో ఫిర్యాదుల పరిష్కారంపై తగు చర్య తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. ప్రతి అధికారి తన పరిధిలో 2కి మించి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలన్నారు. నామమాత్రంగా ఫిర్యాదులను తీసుకోవద్దని, తప్పనిసరిగా పరిష్కరించాలని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ప్రతిరోజు వారికి కేటాయించిన ఇండ్లలో కనీసం 10% ఇండ్లను సర్వే చేయాలని, జిల్లా వ్యాప్తంగా సర్వేను వేగవంతం చేయాలన్నారు. అలాగే సర్వే ఫారాలను భద్రపరిచేందుకు ట్రంకు బాక్సులు ఇవ్వనున్నామని, ఎలక్షన్ సామాగ్రి పరిచినట్లుగానే ఈ ఫారాలను భద్రపరచాలని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాదులు పెంపొందించేందుకు గాను జీవనోపాదులు, అటవీ, చేనేత రంగాల కింద యంత్ర పరికరాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ఎంపీ లాడ్స్, ఇతర పథకాల కింద వీటికి నిధులు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో సరైన వసతులు లేని నివాస ప్రాంతాలలోని గిరిజనులకు రహదారులు, తాగునీరు, వైద్యం, ఆరోగ్యం, టెలికామ్, విద్యుత్తు, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన "దర్తి ఆభ జన జాతీయ ఉత్కర్ష అభియాన్" అమలుపై దేవరకొండ, మిర్యాలగూడ వంటి గిరిజన ప్రాంతాలలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ముఖ్యంగా ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 5 ఏళ్లలో 750 గిరిజన తెగలకు సంబంధించిన 5.36 కోట్ల గిరిజనుల కు లబ్ధి చేకూరనుందని, 26 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలలో సుమారు 80వేల కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు చేసే ప్రతిపాదన ఉందని, నల్గొండ జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న 52 గ్రామపంచాయతీలలో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అందువల్ల సంబంధిత డివిజన్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన ప్రాంతాల గిరిజనులకు మేలు చేయాలని అన్నారు. ఈ పథకం కింద నల్గొండ జిల్లా జాతీయ జాబితాలో చేరేందుకు కృషి చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. అక్టోబర్ 2 న దేశ ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారని, అయితే ఈ నెల 15న దేవరకొండ బంజారా భవన్లో ప్రధానమంత్రి ఆన్లైన్ లైవ్ టెలికాస్ట్ ప్రోగ్రాం ఉంటుందని, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 17 ,18 వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ విషయమై కో-ఆర్డినేషన్ మీటింగ్ తో పాటు, శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ఇందుకు అధికారులు సంసిద్ధులు కావాలని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో

# పోలీసు ఉద్యోగులకు మేఘా హెల్త్ క్యాంప్

### - పోలీస్ సిబ్బంది, అధికారులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



*నల్గొండ జిల్లా బ్యూరో*

పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో మెడికవర్, అపోలో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, సురక్ష వివిధ హస్పటల్ డాక్టర్ల వారి సహకారంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో అధికారులకు, సిబ్బందికి నిపుణులైన వైద్యులతో సుమారు 1000 మంది సిబ్బందికి పరీక్షలు నిర్వహించి, వైద్యులు తగు సూచనలు, సలహాలు, కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ వారి సహకారంతో మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి విది నిర్వహణలో ఒత్తిడి కారణంగా సమయానికి ఆహారం నిద్ర లేకపోవడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందనీ అన్నారు. ముఖ్యంగా సిబ్బంది విధులతో పాటు ఆరోగ్య దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలనీ అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం, నడక, యోగాలాంటివి రోజువారీ దిన చర్యలో బాగం చేసుకోవాలని అన్నారు. విధి నిర్వహణే కాకుండా సిబ్బంది వారి సంక్షేమం కొరకు ఉచిత హెల్త్ క్యాంపులు నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు. ఈ యొక్క హెల్త్ క్యాంపుకు సహకరించిన మెడికల్ హాస్పిటల్ వైద్యులకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మిర్యాలగూడ దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోనీ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మినారాయణ, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, మెడికవర్ కార్డియాలిస్ట్ డాక్టర్ శ్రీధర్, అపోలో డాక్టర్ సల్మాన్, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్, ఐ.యం.ఎ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు, సురక్ష హాస్పిటల్ డాక్టర్ రమేష్, డి.సి.హెచ్.యస్ డాక్టర్ మాతృ, విశ్వ హృదయ హస్పటల్ డాక్టర్ నరహరి,డ్రగ్ అండ్ కెమిస్ట్రీ ప్రెసిడెంట్ పరమాత్మ సిఐలు రాఘవరావు, డానియల్, సైదులు, రాజశేఖర్, కొండల్ రెడ్డి, రాజు,ఆర్ఐలు సంతోష్, హరిబాబు, సురప్ప నాయుడు, ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ

మిగతా 2లో

సూర్య విలేకరులు కావలెను
నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ అర్బన్, మిర్యాలగూడ డివిజన్, కనగల్, చిట్యాల, నార్కట్‌పల్లి, గట్టుప్పల్ మండలాల్లో విలేకరులుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# రైతులకు, ట్రాక్టర్ డ్రైవర్లకు విజ్ఞప్తి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండలంలోని రైతులు, డ్రైవర్లు వడ్లను పొలాల దగ్గర నుంచి మిల్లుకు ట్రాక్టర్ల మీద బోరేం లతో తీసుకు వెళుతున్న సమయంలో ట్రాక్టర్కు స్పీకర్లు పెట్టుకొని, శబ్దం ఎక్కువగా వచ్చేటట్టు పాటలు పెట్టుకుని వెళ్తున్నారు. దాని వలన వెనకనుంచి వచ్చే వాహనాల హారన్ శబ్దం వినపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వాహనదారులతో పాటు ప్రజలు, మీరు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది. కావున దయచేసి రైతు లు ఎవరూ వడ్లని మిల్లులకు తీసుకెళ్లే క్రమంలో ట్రాక్టర్లకు స్పీకర్లు పెట్టుకొని వెళ్లకూడదు. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా మీ శ్రేయస్సు దృష్ట్యా అలా స్పీకర్లు పెట్టుకునే వెళ్ళిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. దయచేసి ట్రాక్టర్లతో వడ్లను మిల్లులకు తీసుకు వెళ్ళేటప్పుడు స్పీకర్లు పెట్టుకొని వెళ్ళవద్దని గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ విజ్ఞప్తి చేశారు.

## డా.పాండాల మహేశ్వర్‌కి

# తెలుగు సాహిత్య కళాపీఠం ప్రతిభ అవార్డు ప్రధానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఆదివారం తెలుగు సాహిత్య కళాపీఠం 14వ వార్షికోత్సవంలో ప్రముఖ తెలుగుకవి శ్రీ ఓలేటి పార్వతీశం సభా అధ్యక్షులుగా తెలుగు సాహిత్య కళాపీఠం అధ్యక్షులు సహస్రపద్య కంఠీరవ బిరుదాంకితులు శ్రీచిక్కరామదాసు, కుర్మిళ్ళ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో మోడల్ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తూ సాహిత్య సేవ చేస్తు సమాజోన్నతికి కృషి చేస్తున్న డా.పాండాల మహేశ్వర్‌కి తెలుగు సాహిత్య కళాపీఠం ప్రతిభా పురస్కారం-2024 అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం పట్ల హర్షణ వ్యక్తం చేస్తూ తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో బతుకమ్మ రాజశేఖర్, ఈటల సమ్మన్న, పట్టాల అశోక్, బద్దం నరసింహ గౌడ్, మౌన శ్రీ, మల్లిక్, సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు భిక్ష

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గురుస్వామి బొడ్డు నాగరాజు గౌడ్ సన్నిధానంలో మేకల మహేష్ మరియు మేడి అశోక్ ఆధ్వర్యంలో సోమవారం భిక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొని భిక్షను చేశారు. ఈ బిక్ష కార్యక్రమంలో గురుస్వాములు పోలే వెంకటేశ్వర్లు,పి.లక్ష్మీకాంత్, స్వాములు బొడ్డు మనీదీప్,ఏర్పుల నాగేష్,ఇరిగి నరసింహ, నీరుడు రవివర్మ,జీడిమెట్ల సునీల్ సులేమాన్,గొంగిడి నిశాంత్,శివ స్వామి, మునుగోటి శివ పలువురు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని వర్తింపచేయాలని

# తహసిల్దార్‌కి వినతి పత్రం




మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని వర్తింపచేయాలి అని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి ఆధ్వర్యంలో సోమవారం మునుగోడు మండల తహసిల్దార్ ఏమ్.నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైనటువంటి పేద ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా పేదలందరికీ వర్తింపచేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాలలో అధికార పార్టీ రాజకీయ నాయకులు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్ల కోసం పేద ప్రజలను తమ పార్టీలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అధికారులు ఎలాంటి పైరవీలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఇల్లు లేని పేదవాడికి ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ కమిటీల పని విధానాలను కూడా అధికారులే సూచించే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో ఇదే అదునుగా భావించి పైరవీకారులు ఇండ్లు ఇప్పిస్తామని పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసే కార్యక్రమాలు కూడా మొదలయ్యే ప్రమాదం ఉందన్నారు. పైరవీ కారుల చేతుల్లో ప్రజలు మోసపోకుండా అధికారులు చొరవ చూపి ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాసరానీ వంశీకృష్ణ, నాయకులు చేకూరి ప్రేమ్ సాగర్, బొందు శివ, జిల్లపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)

మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటికి ఘన సన్మానం

కోదాడ, మేజర్‌న్యూస్ : తమతో కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు వంగవీటి రామారావు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందని రామారావు తో కలిసి చదువుకున్న 1972-73 మిత్ర బృందం సభ్యులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో మిత్ర బృందం సభ్యులు రామారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కొరకు ఒకటే పార్టీలో ఉంటూ ఎంతో కష్టపడి పనిచేశారని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ తాను పార్టీకి చేసిన సేవలకు గాను గుర్తించి మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు తనకు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ గ్రంథాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు అనంత రాములు, వేనేపల్లి సత్యనారాయణ, బొడ్ల మదన్మోహన్ రావు, ఈశ్వర్ రావు, మూర్తి, సత్యనారాయణ, శివరామయ్య, నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

(మొదటిపేజీ తరువాయి)

అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. మొదటి కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# ధాన్యంలో తేమ పేరుతో రైతులను మోసం చేస్తే చర్యలు

## ఆర్డిఓ సూర్యనారాయణ

మునగాల, మేజర్‌న్యూస్ : ధాన్యంలో తేమ పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బరాకత్ గూడెం ,గణపవరం గ్రామాలలో పిఎసిఎస్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఐకెపి సెంటర్లు ఆధ్వర్యంలో 3, సొసైటీల ఆధ్వర్యంలో 5 ఉన్నాయన్నారు. దళారులు ధాన్యంలో తేమశాతం పేరుతో తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను సారం ధాన్యంలో ఎలాంటి తరుగులు తీయవద్దన్నారు. రైతులు ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని తీసుకురావడానికి ముందే ఆరబెట్టి తాలు ,మట్టిపేల్లలు, రాళ్లు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రకటించిన బోనస్ 500 రూపాయలు పొందాలన్నారు. అనంతరం బరకత్ గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఏవో బుంగ రాజు, ఏపీవో శైలజ, సూపర్వైజర్లు,ఏ న్యూమరెటర్లు రైటర్లు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో గొడ్డలితో తండ్రిని నరికి చంపిన తనయుడు



మునుగోడు, మేజర్‌న్యూస్ : కుటుంబ కలహాలతో అత్యంత కిరాతకంగా గొడ్డలితో తండ్రిని నరికి చంపిన తనయుడు ఘటన మండలంలోని చోల్లెడు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కట్కూరి రామచంద్రం(62)కి తన కుమారుడు కట్కూరి నర్సింహకి మద్యన గత కొంత కాలంగా కుటుంబ గొడవలు జరుగుతున్నాయి. అదే గొడవలతో కట్కూరి నర్సింహ తన తండ్రిని సోమవారం రాత్రి గొడ్డలితో నరికి చంపాడు. దీంతో గ్రామస్తులు భయ భ్రాంతులకు గురి అయి అత్యంత కిరాతకంగా గొడ్డలితో తన తండ్రిని చంపిన కుమారుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు చెబుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డీసీసీబీ డైరెక్టర్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సంగెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కాకులారపు భిక్షం రెడ్డి, మజీద్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, పులుగుజ్జ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగాని వెంకటయ్య, కలకోట్ల మల్లేష్, జటంగి లింగయ్య, సిబ్బంది యాదగిరి, ఉమేష్, రైతులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ బాధితునికి అప్పగించిన సి.ఐ

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రం ఎస్‌సి కాలనీకి చెందిన షేక్ జాని తన మొబైల్ ను పోగొట్టుకుని తుంగతుర్తి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం తుంగతుర్తి సీఐ డి.శ్రీనివాస్ అట్టి మొబైల్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 8 మొబైల్స్ ట్రేస్ చేసి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరిద్దైనా మొబైల్ పోగొట్టుకున్నా, దొంగలించబడినా వేంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా త్వరగా మొబైల్ను ట్రేస్ చేయవచ్చని తెలిపినారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం





భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారము షార్ట్ సర్క్యూట్ తో దుకాణం దగ్ధం అయిన సంఘటన చోటు చేసుకుంది. పురపాలక కేంద్రానికి చెందిన డి.జంగయ్య శ్రీ సాయి మెటల్ మర్చంట్ దుకాణాన్ని నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన యజమాని, చుట్టుప్రక్కల వారు, పోలీసులు మంటలను ఆర్పారు. షాపులోని సామాను మొత్తం కాలిపోవడంతో భారీ ఆస్తి నష్టం కావడంతో యజమాని లబోదిబో మన్నాడు. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# నవీన్ కుటుంబానికి అండగా 10వ తరగతి మిత్రులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలొ సారగాండ్ల నవీన్ మరణించగా అతని కుటుంబానికి తన 10వ తరగతి 2011-2012 మిత్రులు మనోధర్యం చెప్పి మేమున్నామంటూ 25 వేల రూపాయల ఆర్థిక సహాయ నవీన్ కుటుంబానికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన సకాలంలో స్పందించి ఆపదలో ఉన్నా కుటుంబాలకి అండగా నిలవాలని అన్నారు.అలాగే నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలొ కల్లూరి వినోద్,రేఖ మచ్చగిరి,మాటూరి సాయి,జినుకల మహేష్, నరేష్, తోర శివ, వేముల బాబు,చాడ రవి,సుక్క నరేష్ పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్‌ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం ననరసర్ల పెల్లి గ్రామ శివారులోని రాజునాయక్ తండా దగ్గర్లో నాగార్జునసాగర్-హైదరాబాద్ హైవేపై ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని మహిళను గుర్తు తెలియని వాహనం యొక్క డ్రైవర్ వాహనంతో ఆమెను ఢీ కొట్టి పారిపోయినాడు. మహిళా మృతదేహం గుర్తుపట్టకుండా నుజ్జు నుజ్జు అయ్యి పడి ఉన్నది. వయస్సు అందాజ 45 నుంచి 50 సంవత్సరాల వరకు ఉంటుంది. నర్సర్ల పెల్లి పంచాయతీ సెక్రెటరీ బైరెడ్డి. మల్లికార్జున్రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై బి. యాదయ్య తెలిపారు. ఏదైనా సమాచారం తెలిసిన వాళ్ళు పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వగలరు. సీఐ. ఏ.నవీన్ కుమార్. 8712670156, చింతపల్లి పోలీస్ స్టేషన్ నెంబర్. 8712670230.

# మత్స్యాద్రిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గుట్టపై బ్రహ్మోత్సవాల లో భాగంగా సోమవారం స్వామివారికి విష్వక్సేన ఆరాధన పుణ్యాహ వచనము యాగశాల ప్రవేశము చతుస్థానార్చన అగ్ని ప్రతిష్ట ద్వారాతోరణ ధ్వజకుంభ ఆరాధన మూర్తి కుంబారాధన నిత్యహోమాలు పూర్ణహుతి ధ్వజారోహణం గరుడముద్దలు బలిహరణం నివేదన తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు గ్రామ పెద్దలు అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన సిసి రోడ్డుకు మరమ్మతులు చేయాలి

## పోతారాబోయిన సత్యనారాయణ

గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామం ఎస్సీ కాలినికి వెళ్లే ప్రధాన దారి సీసీ రోడ్డు పగిలి నడి రోడ్డు మీద ప్రమాదకరమైన పెద్ద గొయ్యి ఏర్పడ్డది ప్రభుత్వ అధికారులు తక్షణమే తరగతులు చేపట్టాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాలిని ప్రజలతో నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతారా బోయిన సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి పోయే నడిరోడ్డు మధ్యన పెద్ద గొయ్యి ఏర్పడి కాలిని ప్రజలకు రావడానికి పోవడానికి ఇబ్బందిగా మారిందని అన్నారు సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తక్షణమే సిసి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ఆ గొయ్యిని పూడ్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శాఖ పురం లింగయ్య నత్తి కృష్ణ బందెల ప్రమోద్ ఉపసర్పంచ్ నత్తి చంద్రయ్య బందల పరిశ్రమలు నరసయ్య రాములు గడ్డం యాదగిరి గడ్డం రాములు పరశురాముడు.



సూర్య



# మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## కార్మికుల ఉపాదికోసమే ఉచిత చేప పిల్లల పంపిణి

## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

## డిండి ప్రాజెక్టులో 7.26 లక్షల పిల్లల విడుదల

## మండల పరిధిలో 3.97 లక్షల విడుదల



డిండి, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తుందని , ముఖ్యంగా ప్రజల బాగోగుల గూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో చొరువ చూపుతారని , అందులో బాగంగా మశ్చ్య కార్మికులకు ఉపాది ఆవకాశాలు పెంచడానికి ఎక్కడ చేరువులు వుంటే అక్కడ ఉచితంగా చేపపిల్లల పంపిణి చేరువుల్లో వేయడం జర్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం డిండి ప్రాజేక్టులో 7.26 లక్షల ఉచిత చేపపిల్ల లు వేసే కార్యక్రమంలో ముఖ్య అథిదిగా పాల్గోని ప్రాజేక్టులో చేప పిల్లలను వేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు, మశ్చ్య కార్మికులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , అదికారులు ప్రతి ఒక్కరికి ఈ ఆవకాశాలు వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిండిలో వున్న మశ్చ్య కార్మిక కుటుంబాలు జీవనాదారంగా చేరువు పనికి రవాలని కోరారు. ప్రభుత్వం వీరికి అండగా వుంటుందని , దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిండి సీడ్‌ఫామ్ ఇన్‌చార్జి ఎప్‌డిఓ మారయ్య, మశ్చ్య కార్మిక సంఘం చేర్మేన్ మేకల కాశన్న, కాంగ్రేస్ మండల బ్లాక్ అధ్యక్షులు డి. వెంకటేవర్ రావు, మండల పార్టి అధ్యక్షులు రాజేస్‌రెడ్డి, తహసీల్దార్ అంజనేయులు, ఎమ్‌పిడిఓ వెంకన్న, యస్‌ఐ. రాజు, దేవరకొండ మార్కేట్ కమిటి చేర్మేన్ జమున మాదవ రెడ్డి,మాజి ఓమ్‌పిపి రామ్ కిరణ్ ,గుర్రం రాములు, కార్మిక సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# కార్తీక మాసం వనభోజన కార్యక్రమం నిర్వహించిన మహిళలు



నూతనకల్, మేజర్ న్యూస్ : కార్తీక మాసం వనభోజన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని మహిళలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అంతా ఒక్కచోట చేరి వనంలోని ఉసిరి చెట్టుకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలను తయారుచేసి మహిళలంతా సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పుష్ప, మల్లేశ్వరి, సునీత, శిల్ప, మంజుల, సంధ్య, దేవేంద్ర, రమ, భవాని, పద్మ, కవిత, సింధు,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం





హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం పరిధిలోని హాజరిగూడం గోపాల మిత్ర సెంటర్ పరిధి ఇబ్రహీంపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో "ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం "నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స చేయడం జరిగింది. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది. దూడల ప్రదర్శన (50 దూడలు)చేసి, దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. రైతులకు కృత్రిమ గర్భధారణ, మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించడం జరిగింది.. అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది, పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, డా॥మహిపాల్ రెడ్డి, సూపర్వైజర్ నడ్డి బాలరాజు యాదవ్, కో-ఆప్షన్ మెంబర్ సైదులు, గోపాల మిత్రులు జానపాటి కోటేష్, అనిల్ కుమార్, లాలు, రవి, రైతులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు అంగడి బజార్ నందు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం చైర్మన్, బి.ఆర్.యస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వెంకట్ రెడ్డి - గంగ భవానిల నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి. ఈ కార్యక్రమంలో పెద్దవూర తాజా మాజీ ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, హాలియా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వద్దే సతీష్ రెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హాలీం, అంజద్ ఖాన్, జలీల్, సీకేయూత్ అధ్యక్షులు బండి రమేష్, షరీఫ్ సార్ తెలంగాణ ఉద్యమ నాయకులు గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, దుండిగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సధ్వులు చేసుకోవాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు వరి ధాన్యాన్ని ధరలకు విక్రయించి అధిక లాభాలు పొంది, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన వడ్లను రైతులు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, రాజశేఖర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశం పెట్టిన వరి కొనుక్కులు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించి అధిక లాభాలు పొంది,రైతులు అభివృద్ధి చెందాలని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ చొప్పున అందిస్తుందని అట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిల్లర్ల ఎక్కడైనా సహకరించకపోతే సరియైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తాడిపత్రిలను ప్రొవైడ్ చేస్తున్నట్టు తెలిపారు. మాదాపురం, పల్లెపహాడ్, వాసాలమర్రి గ్రామాల్లో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా ఐకెపి సెంటర్ల నిర్వాహకులతో మాట్లాడుతున్నట్టు తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు ప్రతిరోజు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని అమ్మిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. 24 గంటల్లో అమౌంట్ రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయని అన్నారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని అన్నారు. జిల్లాస్థాయిలో కోర్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తుతే సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. పోచంపల్లి మండలంలో చాలావరకు వడ్లు కొనుగోలు జరిగిందని, తుర్కపల్లి మండలం లో వరి కోతలు పూర్తికానందు వల్ల ఆలస్యం జరుగుతుందని అన్నారు. రైతులు నాణ్యమైన వడ్లను సెంటర్లో అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏవో శ్రీ ఉమా రైతులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా నెట్ బాల్‌లో

# ప్రథమ స్థానం నిలిచిన ట్రైం స్కూల్ విద్యార్థిని



హాలియా, మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన ట్రైమ్స్ స్కూల్ విద్యార్థిని అనుముల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రైమ్స్ స్కూల్‌లో చదువుతున్నా సముక్త ఈ నెల 8,9,10 తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర 7వ నెట్ బాల్ పోటీలో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జరిగిన పోటీలలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచెందుకు ముఖ్య పాత్ర వహించింది. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి కత్తి కోటిరెడ్డి పిఇటిలు సముక్తని అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ ప్రదర్శన చేసి జాతీయ స్థాయికి సెలక్షన్





దామరచర్ల, మేజర్‌న్యూస్ : 31వ సబ్ జూనియర్ స్టేట్ లెవెల్ లింగగిరి వరంగల్లో జరిగిన టోర్నమెంట్లు ఉత్తమ ప్రదర్శన చేసి జాతీయ స్థాయికి సెలక్షన్ ఈ టోర్నమెంట్ హిమాచల్ ప్రదేశ్‌లో తెలంగాణ తరపున జాతీయ స్థాయికి ఆడింది. 32వ సబ్ జూనియర్ కోకో స్టేట్ లెవెల్ జడ్చర్లలో మహబూబ్నగర్ 28 నుంచి 30 సెప్టెంబర్ 2022లో జరిగిన కోఫో ఛాంపియన్షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టుకి ఎంపిక ఈ టోర్నమెంటు సత్తార్ జిల్లా మహారాష్ట్రలో జరిగిన టోర్నమెంట్లో తెలంగాణ తరపున ఆడింది అక్టోబర్ 29 నుండి నవంబర్ 2 వరకు జరిగింది 41వ జూనియర్ కోకో స్టేట్ లెవెల్ బోయినపల్లి సికింద్రాబాద్ 9 టు 11 డిసెంబర్ 2022 ఇక్కడ ఒకటో స్థానం సాధించింది. ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ తరపున సెలక్షన్ అయింది ఈ టోర్నమెంట్ కృష్ణగిరి తమిళనాడులో జరిగింది అక్టోబర్ 8 నుంచి 12 వరకు 2023 67వ తెలంగాణ ఎస్ఎఫ్ కోకో స్టేట్ లెవెల్ అనపర్తిలో మహబూబ్‌నగర్‌లో జరిగింది. అక్టోబర్ 13 తో 15 ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి 67వ తెలంగాణ ఎగ్జిట్ ఒక జాతీయ స్థాయి నాసిక్‌లో జరిగింది. 1వ తారీకు డిసెంబర్ 25వ తారీఖు డిసెంబర్ 2023 జూనియర్స్ లెవెల్ స్టేట్ లెవెల్ నిజాంబాద్ లో సిద్దిపేటలో జరిగిన టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ తరపున ఎంపిక అయింది విటమిన్ చతిస్గడ్ చుమ్మా టూర్ 26 టు 30 డిసెంబర్ 2002లో జరిగింది (8) హాలో 56వ స్టేట్ లెవెల్ నల్గొండలో జరిగిన గవర్నమెంట్ 15 ఫిబ్రవరి 2024 ఇక్కడ మొదటి స్థానం సాధించింది అమిత కే లో ఇండియా జాతీయ స్థాయి కోయంబత్తూర్ తమిళనాడులో జరిగిన 14వ తారీకు నుంచి 17 ఆగస్టు 2024 ఇక్కడ మూడో స్థానం సాధించింది అమిత కే లో ఇండియా వుమెన్ లీక్స్ సనత్‌నగర్‌లో హైదరాబాద్ జిల్లాలో జరిగింది ఇక్కడ రెండో స్థానం సాధించారు ఇక్కడ మంచి ప్రతిపాన్ని చూపించి అందుకు బెస్ట్ ప్లే అవార్డు సత్కరించారు జూనియర్స్ తెలంగాణ టోర్నమెంట్లో మహబూబ్నగర్లో జరిగింది ఈ టోర్నమెంటులో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఉత్తరప్రదేశ్లో జరగబోయే టోర్నమెంట్‌కి సెలక్షన్ అయింది. ఈ టోర్నమెంట్ డిసెంబర్ ఒకటి నుంచి ఆరు వరకు జరుగుతుంది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఘనంగా నేషనల్ ఎడ్యుకేషన్ డే




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారము ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ ఎడ్యుకేషన్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరము విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి.సురేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యా ప్రాధాన్యతను, సమాజానికి ఆజాద్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ వి.జ్యోతి, అధ్యాపకులు తులసి, రాజేశ్వరమ్మ, మంజుల, సంతోష్, వెంకటేశం, శివశంకర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ అమలుకాని హామీలు ఇచ్చి

# ప్రజలను తప్పుదోవ పట్టించడానికే మూసీ సుందరీకరణ

**మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు**

**బడుగుబలహీన వర్గాలకు అన్యాయం జరిగితే ఊరుకోం**

**బీఆర్ఎస్ నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్‌లు**

బీబీనగర్,మేజర్,న్యూస్ః మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో 60 ఏండ్ల పోరాటం ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడానికే మూసీ సుందరీకరణ కార్యక్రమం చెపట్టిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.మూసీ ప్రక్షాళనకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కమిటిని ఏర్పాటు చేసి 16వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేసి మూసీ ప్రక్షాళన చేపట్టిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి గద్దెనెక్కి హామీలను అమలు చేదయంలో పూర్తి విఫలమైందని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మూసీ పేరుతో భారీ కుంభకోణం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ ఏనాడు వ్యతిరేకం కాదని మూసీ ప్రాంత బడుగుబలహీన వర్గాలకు అన్యాయం చేయకుండా ప్రక్షాళన చేపట్టాలనేదే బీఆర్ఎస్ పార్టీ ఉద్దేశ్యం అని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడలేని సంక్షేమ పథకాలు అమలు చేసి,రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే తెలంగాణ రోల్‌మోడల్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. అబద్దాల కాంగ్రెస్ రైతులను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి నెలులు గడుస్తున్న ఇంత వరకు కోనుగోలో జాప్యం జరగుతునే ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి మీద దృష్టి సారించేది పోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను విమర్శించుడే పనిగా పెట్టుకున్నారని మండ్డిపడ్డారు. పరిపాలన చాతకాని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటి చేసి గెలిచి చూపించాలని సవాలు విసిరారు.10 సంవత్సరాలుగా తెలంగాణ ముఖ్యమంత్రిగా సేవలు అందించిన కేసీఆర్‌ను వ్యక్తి గతంగా దూషించడం సరికాదని రేవంత్ రెడ్డి భాషను మార్చుకోవాలని హెచ్చరిం చారు. రాబోయే రోజల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్, నాయకులు కొలను దేవేందర్ రెడ్డి, గుంటిపల్లి లక్ష్మీనారాయణ,గోళి సంతోష్ రెడ్డి,దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, పంజాల రామారావు గౌడ్,మిట్టు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## కాంగ్రెస్ నాయకులు ధరావత్ సతీష్ నాయక్



బీబీనగర్,మేజర్,న్యూస్ః రైతులు పండించిన అన్ని రకాల వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ నాయకులు ధరావత్ సతీష్ నాయక్ అన్నారు.సోమవారం మండలంలోని పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న రకం వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వాటికి 500 బోనస్ కూడా ఇస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బంది లేదని తూకం అయిన వెంటనే ధాన్యం మిల్లులకు పంపడం జరుగుతుందని అన్నారు.ప్రతిపక్షాలు కావాలనే రాధాంతం చేస్తున్నాయని,తప్పుడు ప్రచారం మానుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు సాఫీగా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివి

## నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి




**నల్గొండ జిల్లా బ్యూరో**

భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం ఎస్ఎల్‌బిసిలో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన “అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సవానికి” ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వము ప్రతి సంవత్సరం నవంబర్ 11న “మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నదని అన్నారు.దేశంలో విద్యా వ్యవస్థ పటిష్ఠతకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

సూర్య



# ఘణంగా అబుల్ కలామ్ అజాద్ జయంతి వేడుకలు



డిండి, మేజర్‌న్యూస్ : డిండి మండల కేంద్రంలోని దోంతినేని నర్సింహ్మా రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జాతీయ సేవా పతకం యూనిట్ ఆద్వర్యంలో మౌలనా అబుల్ కాలమ్ ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆపీసర్ కృష్ణయ్య మాట్లాడుతు, విఆ్యర్దులు అన్నా రంగాల్లో ప్రతిభను కనపర్చి కళావాలకు మీ తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా అబుల్ కలామ్ దేవానికి చేసిన సేవలను కోనియాడారు. ఆయన జీవితం ఒక ఆదర్శమని యువతను ఆయనను ఆదర్వంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరో ప్రోగ్రామ అదికారి సంతోష్ కుమార్, ఉద్యాపకులు పాండురంగయ్య, అజంనేయులు, సేరేష్, ప్రేమానంద్, రేడ్యా, బాలరాజు, విజయ్, మరికంట, యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కేదారి గౌడ్



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఎండీ జానీ మరణించగా.వారి కుటుంబ సభ్యులను సోమవారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ పరామర్శించి రూ.10000 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మంచాల వీరేశం, పుల్లం సిద్దయ్య, తాయబల్లి, ముజ్జు, అంకతి రమేష్, నమిల రమేష్ గౌడ్, జాంగిర్, దస్తగిరి, సుంకరి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

## డిప్యూటీ తహసీల్దార్ ఫరీద్



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మండల డిప్యూటీ తహసీల్దార్ ఫరీద్, కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారుక్ అన్నారు. సోమవారం మండలంలోని పిట్టలగూడెంలో గల మైనారిటీ గురుకుల కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనార్టీస్ వెల్ఫేర్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామకృష్ణ,గోవర్ధన్, వేణుగోపాల్, వెంకన్న, అతియా అంజుం,శ్రీలత, సమీనా సుల్తాన, పిఈటీ శ్రీను,హెల్త్ అసిస్టెంట్ చిరుమర్తి శ్రీనయ్య పాల్గొన్నారు.

# వి.ఏ.ఓ.లను సెర్ఫ్ ఉద్యోగులుగా మార్చాలి

## దండేంపల్లి సత్తయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో వివోఏలుగా పనిచేస్తున్న అందరిని సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, వివో ఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 20వేల వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 48 గంటల కలెక్టరేట్ ధర్నాలో భాగంగా మొదటి రోజు కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకెపి వివోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా మాకు మద్దతి ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సీతక్క ముఖ్యమంత్రిగా పిఆర్ మినిస్టర్ గా ఉన్నారని అందుకోసం వెంటనే వి ఓ ఏ ల సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. బకాయి ఉన్న స్త్రీ నిధి ఇన్సెంటివ్, గ్రామ సంఘం నుంచి ఇవ్వవలసిన 3వేలు వెంటనే ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ఫ్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వివో ఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సీసీలు ఏపీఎంలు వేధిస్తున్నారని, వివో ఏలకు సంబంధం లేని ఆన్లైన్ పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీలు చేస్తున్న తప్పుల వల్ల అనేక మంది వి ఓ ఏ లకు వేతనాలు సకాలంలో రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తొలగించిన వివో లందరినీ వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివో ఏల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతా మని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, వివో ఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పొడిచేటి సులోచన, సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు జిల్లా లలిత, ఎం మంగమ్మ, ఆర్.బాలకృష్ణ, అహల్య, నాగమణి, పి.పద్మావతి, ఏ.పాపయ్య, సువర్ణ, సైదులు పాల్గొన్నారు.

# ఎన్‌జి కాలేజీలో విద్యా దినోత్సవం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎన్‌జి ప్రభుత్వ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవంను యన్ యస్ యస్ యూనిట్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ని జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్ పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. డా. పరంగి రవి కుమార్ గారు మాట్లాడుతూ ఉన్నత విద్య తో ఉన్నత వికాసమని, కనీసం ప్రాథమిక విద్యను పొందడం ప్రతి వ్యక్తి యొక్క జన్మహక్కు, అది లేకుండా అతను పౌరుడిగా తన విధులను పూర్తిగా నిర్వర్తించలేడు అని పద్నాలుగు సంవత్సరాల లోపు బాల,బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించిన ఆధునిక భారత విద్యా నిర్మాత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని.దేశంలో ఉన్నత విద్య, సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఎనలేని సేవ చేశాడని, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి నీ జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యన్ యస్ యస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ,యన్ కోటయ్య, కె.శివరాణి, ఏ.మల్లేశం, అనిల్ కుమార్, యమ్.సావిత్రి, బోధన, బోధనేతర సిబ్బంది యన్ యస్ యస్ వాలంటీర్స్, విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.



# హెడ్‌మాస్టర్ బిక్షంను సస్పెండ్ చేయాలి

## కట్టెల శివ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నిరుపేద విద్యార్థుల కోట్ల రూపాయల మిడ్ డే మిల్స్ మధ్యాహ్న భోజనం బిల్లులు స్వాహా చేసిన హెడ్మాస్టర్ ఎడ్ల బిక్షంను సస్పెండ్ చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఉన్నత పాఠశాల చండూరు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం చేయకుండా వచ్చిన బిల్లులను తన సొంత అకౌంట్లో వేసుకుని దుర్వినియోగం చేసి విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన హెడ్మాస్టర్ వై శాఖ పరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ బీసీ రాజ్యాధికార సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ ఎడ్ల బిక్షం మధ్యాహ్నం భోజనం వండే మహిళ కార్మికులు స్వాతిముత్యం సంఘం సభ్యులను డైలీ వైస్ లేబర్ గా పనులకు వినియోగించుకుంటూ వారి సమభవన సంఘం అకౌంట్లో డబ్బులు జమ చేయకుండా సరుకులు సామాన్లు వంట సామాగ్రి తానే స్వయంగా తీసుకొచ్చి వంటలు వండించడం జరిగింది సుమారు పది సంవత్సరాలుగా పూర్వపు హెడ్మాస్టర్ ప్రస్తుత పని చేస్తున్న హెడ్మాస్టర్ భిక్షం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించాల్సిన ప్రధానోపాధ్యాయులు గత పది సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజన బిల్లును స్వాహా చేయడం జరిగింది సాంఘిక సంక్షేమ హాస్టల్లో పనిచేస్తున్న వార్డెన్ మాదిరిగా బిల్లులను తన సొంత అకౌంట్లో వేసుకొని సమబావన సంఘాన్ని డైలీ లేబర్ గా మార్చి వారికి రావాల్సిన బిల్లుని స్వాహా చేయడం జరిగింది గత పది సంవత్సరాలుగా జరిగిన అవినీతక్రమాలను పూర్తిగా విచారణ చేసి 10 సంవత్సరాల మెనూ బిల్లులు సమ భావన సంఘానికి అందే విధంగా చూడాలని కలెక్టర్ గారిని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పార్టీ శంకర్ బీసీ రాజ్యాధికార సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్ కామల్ల నరేష్ కుమార్ కొండన్న బాకీ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమానికి మై హోమ్ సిమెంట్స్

# పద్మశాలి కుల బంధువులు ఆహ్వానం

మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : మేళ్లచెరువు లో ప్రతిష్టాత్మకంగాశ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి ద్వారా పాలకుల, పులి వాహన, కీర్తి ధ్వజ ప్రతిష్టాపనలు, విమాన కలశ స్థాపనలు ఈనెల 18వ తారీఖున సోమవారం జరిగే ఇట్టి కార్యక్రమంలకు మరియు మహా అన్నదాన కార్యక్రమం కు మై హోమ్ సిమెంట్స్ అధినేత రత్నం కుమారు ముఖ్యఅతిథిగా పద్మశాలి కుల బాంధవులు ఆహ్వానించారు ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్ట కోలు సాయికుమార్ మామిడి కొండలు, ఎలగందుల మధు, మామిడి గణేష్, చిలుకూరి శివ, గద్దె నరేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ గరుకుల సంస్థలు

## అట్టహాసంగా గురుకుల జోనల్ క్రీడలు ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్









డిండి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకులాలు, మోడల్‌స్కూల్స్ లు కార్పోరేట్ విద్యా సంస్తల కు దీటుగా కాకుండ పలితాలు సాదించడంలో ఇంకింత ముందకు పోతున్నాయని , విద్య , క్రిడా రంగాల్లో మరింత అభివృద్దిని సాదిస్తున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆయన సోమవారం డిండి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 10 వ జోనల్ క్రిడలను అదికారులతో ,సంస్త అదిపతులతో కలిసి అట్టహసంగా ప్రాంబించారు . ఈ సందర్బంగా జాతీయ పతాకాన్ని, క్రిడా పతకాన్ని ఎగురవుసి , జ్యోతి ప్రజ్వలనచేసి క్రిడలను ప్రాంబించారు. ఈ సందర్బంగా ఎర్పాటు చేసిని కార్యక్రమంలో మాట్లాడుతు, నేడు గరుకుల విద్యార్దినీలు జాతీయ స్తాయిలో ప్రతిభను కనపర్చడం చూస్తే ఎంతో ఆనందంగా వుందని , అటు చదువు, ఇటు ఆట పాటల్లో అనేక రంగాల్లో ఎంతో ప్రతిభను కనపర్చడం విశేషంగా చేప్పక తప్పదన్నారు. తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి యువతను ప్రోచ్చహించడానికి రాష్ట్రంలో కోట్ల రు॥లు ఖర్చు చేసి ప్రత్యేక క్రిడా రంగ సంస్తలను, స్కిల డౌలప్‌మొంటు సంస్తలను ప్రవేశ పెట్టబోత్నున్నారని అన్నారు. విదారంగాన్ని మరింత అబివృద్ది చేసే దిశగా ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో వుందని గుర్తుచేశారు. డిండి లాంటి మారుమూల గ్రామంలో నేడు నల్లగోండ ఉమ్మడి జిల్లా జోనలు క్రిడలు నిర్వహించడం గర్వంగా వుందని , విద్యార్దినీలు తమతమ ప్రతిభను చూపి మీమీ పాఠశాలలకు తల్లి తండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. మీకు ప్రభుత్వం అఅండగా వుంటుందని ఇక్కడ చదివే ప్రతి బిడ్డ పేదింటిందని అందరికి తేల్సునప్పటికి ప్రతిభకు ఏది అడ్డురాదని రుజువు చేయాలని తెలిపారు. ఇప్పటికి ఎంతో మంది జాతియ స్తాయికి ఎదగడం, పెద్ద పెద్ద ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగులుగా వుండడం గురకులాలకు పెద్ద పేరు ప్రతిష్టలుగా చేప్పక తప్పదన్నారు. డిండి స్తానిక ప్రిన్సిల్ వై. శిరీష గరుకులంలో సమస్య ల గూర్చి వివరించగా సాద్యమైనంత త్వరలో వాటిని పూర్తి చేస్తానని హామినిచ్చారు. క్రిడా పోటీలకు ముందు క్రిడా కారులచే వందన సమర్పన స్వీకరించారు. సంస్త తరుపున మోమొంటోనె ఘణంగా వాలువాతో సన్మానం పోదారు. ఈ కార్యక్రమంలో డిసిఓ గరు ప్రసాద్, స్తానిక ప్రిన్సిపాల్ వై. శిరీష, తహసీల్దార్ అంజనేయులు, ఎమ్‌పిడిఓ వెంకన్న, యస్.ఐ. రాజు. దేవరకొండ మార్కేట కమిటి చేర్మెన జమున మాదవ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి. వెంకటేవర్ రావు, మండల పార్టి అధ్యక్షులు రాజేష్ రెడ్డి, మాజి ఎమ్‌పిపి రామ్‌కిరన్, టి. నాగర్జున్ రెడ్డి, గుర్రం రాములు, విష్ణువర్దన్ రెడ్డి, ల్వతి నాయక్, రెఖ్యనాయక్, మేకల కాశన్న, సాయి, శ్రీనివాసులు, వెంకటేశ్, పోలం లక్ష్మణ్, బద్దెల శ్రీను, 200 మంది ఉపాద్యాలు, పిఇపటిలు, ఉమ్మడి జిల్లాలోని 9 స్కూల్ నుండి 765 మంది విద్యార్దినీలు పాల్గోన్నారు. నేటి నుండి 14 వరకు క్రిడలు నిర్వహింపబడునని ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు.

# డిండి ఐటిఐలో నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బాలునాయక్

### ఘణ స్వాగతం పలికిన ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు





డిండి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువత కోసం స్కిల్ డౌలప్‌మెంటు కోసం అనేక రకాల కోర్సులను ప్రవేషపెట్టింది. దానిలో భాగంగా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రాల్లో ఈ కోర్సులను ప్రవేశ పెట్టింది . డిండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షనా కేంద్రానికి వచ్చిన కోర్సుల కోసం అదనంగా శేడ్ నిర్మాణ పనులు జర్గుతుండగా వాటిని సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సందర్శించి జర్గుతన్న పనులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ రాదకృష్ణ తో పాత కోర్సులు, కోత్తగా వచ్చిన కోర్సుల వివరాలను . అడ్మిషన్ల ప్రక్రియను అ డి గి తెల్సుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కోర్సుల్లో చేరి తమ భవితను తీర్చిదిద్దు కోవాలని కోరారు. కోత్తగా వచ్చిన కోర్సులను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని అన్ని సీట్లు పూర్తి కావాడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్ రావు, మండల పార్టి అధ్యక్షులు రాజేష్ రెడ్డి, దేవరకొండ మార్కేట్ యకమిటి చేర్మేన్ జమున మాదవ రెడ్డి, డైర్కేటర్ గోవర్దన్ రావు,నాయకులు గుర్రం రాములు, రామ్ కిరణ్, టి. నాగార్జున్ యరెడ్డి, విష్ణువర్దన్ రెడ్డి, నాగేశ్వర్ రావు, కాశన్న , పోలం లక్ష్మణ్, తహసీల్దార్ అంజనేయులు, ఎమ్‌పిడిఓ వెంకన్న, యస్.రాజు. స్తానిక నాయకులు సిపిఐ నాయ కులు టి.విజేందర్ రెడ్డి, డి.శేలేష్, కాంగ్రేస్ నాయకులు శ్రీనివా సులు , సాయి, హనుమంతా రెడ్డి, రేఖ్యనాయక్, లక్‌పతి నాయక్, కార్యకర్తలు పాల్గోన్నారు.

# డిండి స్పోర్ట్స్ క్లబ్‌కు ఇచ్చిన హామిని నిలబెట్టుకుంట

### క్లబ్ షెడ్ నిర్మాణానికి తోడ్పడుతా

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



డిండి, మేజర్‌న్యూస్ : డిండి మండల కేంద్రంలోని స్పోర్ట్స్ క్లబ్ నిర్మాణం ఆర్దిక ఇబ్బందుల వల్ల ఆగిపోయినందున దాని నిర్మానానికి తన వంతు సహాయం అందిస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం డిండి మండలం లో పర్యటిస్తు క్లబ్ ఆవరనాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా క్లబ్ సభ్యులతో మాట్లాడుతు గతంలో సభ్యులకు ఇచ్చిన హామి గుర్తుందని దాన్ని తప్పకుండ నేరవేరుస్తానని అన్నారు. త్వరలో దానికి కావల్సిన సమాచారం తీసుకుని చేయవలసిన పనులు చేపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్ రావు, మండల అధ్యక్షులు రాజేష్ రెడ్డి, దేవరకొండ మార్కేట్ కమిటి చేర్మేన్ జమున మాదవ రెడ్డి, డైరేక్టర్ గోవర్దన్ రావు, గుర్రం రాములు, రామ్ కిరణ్, మేకల కాశన్న , స్పోర్ట్స్ కలబ్ గౌరావాధ్యక్షులు యస్.మధు, అధ్యక్షులు శ్రీనివాస్, కర్యదర్శి సాయి, సభ్యులు బి. శైలేస్, గోవర్దన్, తదితరులున్నారు.



# వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ ఎన్నిక

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో సోమవారం వాసాలమర్రి గ్రామదేవతల కమిటీని ఎన్నుకున్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద పలుగుల మైసమ్మ తల్లి దేవాలయం విషయమై యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, సిఐ కొండలరావు, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో అన్ని కులాల వారీగా కులానికి ఇద్దరు చొప్పున ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కులమత బేధం లేకుండా అందరూ సమానమేనన్నారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో అందరూ సమిష్టిగా ఉండి గ్రామ దేవతల దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య



### శ్రీ శ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో

# కార్తీక మాసం ప్రత్యేక పూజలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప, శివ, ఆంజనేయ మాల ధారణ స్వాములు కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో స్వామివారలకు కార్తీక మాసపు ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వేకువ జాముననే ఆలయానికి చేరుకొని స్వామి వారలకు పాలాభిషేకం, పంచామృతాభిషేకాలు, పుష్పార్చన, అంగపూజ, అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తీగల శ్రీనివాసరెడ్డి, పగిళ్ల వెంకటరెడ్డి, గుణగంటి మల్లయ్య, కళ్లెం శంభారెడ్డి,నాగం సుధాకర్ రెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, కొల్లు గంగిరెడ్డి, ముత్యం ప్రసాద్,బద్దం ప్రశాంత్ రెడ్డి, కాముని కిరణ్, కృష్ణారెడ్డి, రమేష్ స్వాములు పాల్గొన్నారు.

# వాడపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి.హరికృష్ణ



దామరచర్ల, మేజర్‌న్యూస్ : మండల వ్యాప్తంగా శాంతిభద్రతలను కాపాడేందుకు తన వంతుగా కృషి చేస్తానని నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి.హరికృష్ణ అన్నారు. దామరచర్ల మండలం వాడపల్లి ఎస్ఐగా పి.హరికృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు నాయకులు వివిధ వర్గాల వారు శాంతి శాంతిభద్ర తలను పరిరక్షించేందుకు ఎప్పటికప్పుడు పోలీసు వారికి సహకరించాలని అన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మాజీ ఎంపీటీసీ ఎలిమినేటి అలివేలు నరసింహ తల్లి, నిరంజన్ అమ్మ నిన్న చనిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సోమవారం ఎంపీటీసీ నరసింహని ఓదార్చి పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎంపీపీలుకొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఎరుకలు వెంకటయ్య గౌడ్, చింతపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందు రవి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముషావర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సమగ్ర సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటి సమగ్ర సర్వేను సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగనుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే జిల్లా యంత్రాంగం, అధికారులు నిర్విరామంగా పని చేస్తున్నారని అన్నారు. ఎన్యుమరేటర్స్ ఇంటింటికి వచ్చి సర్వే నిర్వహించే సమయంలో ఇంటిలో ఉన్నవారు రేషన్ కార్డు, ఆధార్ కార్డులు, ధరణి పాస్ పుస్తకంను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. లేని పక్షాన అధికారులకు ఆలస్యము, ఇబ్బంది కలుగుతుందని అన్నారు. సర్వేలో పొందుపరిచిన అంశాలను ప్రతి కుటుంబ సభ్యుడు చెప్పాలని అన్నారు. ఈ సర్వేలో సిబ్బంది లు పారదర్శకంగా నిర్వహించి తప్పులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి, సర్వేలో తప్పులు లేకుండా నిర్వహించాలని, అదేవిధంగా అధికారులు మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా నిర్వహించకుండా జాప్యం చేస్తే ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ ,తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఆర్ఐలు జహంగీర్, రామారావు, ఏఎస్ఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి శైలజ, పాల్గొన్నారు.

# పెన్నా సిమెంట్ ప్రజాభిప్రాయ సేకరణ నిలుపుదల చేయాలని సబ్ కలెక్టర్‌కి వినతి



## - సిపిఐ దామరచర్ల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ డిమాండ్

దామరచర్ల, మేజర్‌న్యూస్ : భారీ పరిశ్రమల చట్ట ప్రకరం ప్రజల నివాసాలకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండవలసి ఉండగా ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి నాడు పరిశ్రమలు ఏర్పాటు చేశారని ఈ పరిశ్రమ చుట్టూ ఉన్న ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని వెంటనే వెన్న పరిశ్రమ నిలుపుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్ డిమాండ్ చేశారు. దామరచర్ల మండలం గణేష్ పహాడ్ గ్రామం వద్దగల పెన్నా సిమెంట్ పరిశ్రమ గనుల విస్తరణ సున్నపురాయి ఉత్పత్తి పెంపు పై ఈనెల 12న చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణను నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు దామరచర్ల సిపిఐ మండల కార్యదర్శి దీరావత్ లింగానాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు కొత్త ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ప్లాంటు నిర్మాణం కోసం 354 హెక్టార్ల భూమిలో గల సున్నపురాయిని తవ్వి సిమెంట్‌గా మార్చేందుకు కలెక్టర్ ప్రతిపాదించారన్నారు. పెరుగుతున్న కాలుష్యం వల్ల ఆ ప్రాంత ప్రజలు పశుపక్షాదులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజాభిప్రాయ సేకరణను నిలుపుదల చేసి ప్లాంటు ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# సమగ్ర కులగణన సర్వేను వేగవంతం చేయాలి

## ఆర్డీవో శ్రీదేవి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ఎన్యుమరేటర్లు వేగవంతం చేయాలని చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి అధికారులకు సూచించారు. సోమవారం వారు మర్రిగూడ రెవెన్యూ కార్యాలయానికి అకస్మాత్తుగా చేరుకొని అధికారులతో రివ్యూ నిర్వహించారు. మండలంలో 11070 ఇండ్లకు గాను ఇప్పటివరకు 918 మాత్రమే పూర్తి చేయడంతో అధికారులపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో కొంతమంది ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించకపోవడంతో ఆర్డీవో శ్రీదేవి స్పందించారు. కుటుంబ వివరాలను అధికారులకు తెలిపే క్రమంలో ప్రజలు ఎటువంటి అనుమానాలకు గురి కావద్దని ఆమె మండల ప్రజలకు సూచించారు. అధికారికి చెప్పిన వివరాలు గోప్యంగా ఉంచుతారని రేషన్ కార్డు, ఆధార్ కార్డు, భూమి ఉన్న రైతులు ధరణి పాస్ పుస్తకాన్ని దగ్గర పెట్టుకొని సర్వే ఉన్న రోజులలో ప్రజలు ఇండ్ల వద్దే ఉండి అధికారులకు పూర్తిగా సహకరించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఆయా గ్రామాలకు కేటాయించిన ఎనిమరేటర్లను చరవాణి ద్వారా మాట్లాడి అక్కడి సమస్యలు ఆమె అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తొమ్మిది శాతం సర్వే పూర్తయినట్లు ఆర్డీవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి రవి కిరణ్, ఇంచార్జ్ ఏపీవో వివేక్ సాగర్, ఏటీఎం ప్రభాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 12 నుండి దేవాలయంలో

## ధనుర్మాస పవిత్రోత్సవాలు ప్రారంభం



హుజూర్‌నగర్ రూరల్ : మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేం చేసియున్న శ్రీ శాల్మలీకంద గోదా సమేత ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈ నెల 12 నుండి 15 వరకు ధనుర్మాస పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రోత్సవాలలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధనుర్మాస పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులై ధనుర్మాస పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## అబుల్ కలాం జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి




హుజూర్‌నగర్ రూరల్ : భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జక్కుల రమేష్ కోరారు. సోమవారం పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ , డిగ్రీ కళాశాలలో అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమేనని అన్నారు. అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా విలక్షణమైన విద్యా ప్రణాళికలను అమలు చేశారన్నారు.కార్యక్రమంలో శిరీష, లక్ష్మణ్ రాజు ,అమూల్య ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గురుకుల విద్యార్థుల క్రీడలు

### రాజాపేటలో ప్రారంభమైన జోనల్ స్థాయి క్రీడా పోటీలు



రాజాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థుల పదవ జోనల్ స్థాయి బాలుర క్రీడలు పోటీలు సోమవారం రాజపేట మండలంలోని గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణ లో అట్టఆసంగా ప్రారంభమ య్యాయి ఈనెల 14వ తేదీ వరకు క్రీడ పోటీలు జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గురుకుల విద్యా సంస్థ జాయింట్ సెక్రటరీ సక్రునాయక్ క్రీడలను ప్రారంభిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి, వందేమాతరం,జాతీయ గీతం ఆలపించారు.ఈ సందర్భంగా సక్రునాయక్ మాట్లాడుతూ క్రీడా పోటీలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి క్రీడలు ఎంతో దోహదపడతా యని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ విద్యారాణి, ఎంఈఓ.రమేష్,ఎస్సై ఉపేందర్ యాదవ్,డి సి ఓ జగదీశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్,పిడి వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ రాజు, క్రీడాకారు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



హుజుర్‌నగర్ రూరల్ : మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ సామల జైపాల్ రెడ్డి తండ్రి సామల సైదిరెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. సోమవారం జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి,పలువురు బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి సైదిరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ రెక్కల శంభిరెడ్డి, కొప్పుల కోటిరెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, సారెడ్డి భాస్కర్ రెడ్డి, అన్నెం కొండారెడ్డి, కుందూరు కోటిరెడ్డి, సామల బ్రహ్మారెడ్డి, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి



హుజూర్ నగర్ రూరల్ : ఆపద సమయంలో ప్రాణప్రయస్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి కోరారు.సోమవారం పట్టణంలోని మనోహర్ హాస్పిటల్‌లో మహిళకు డెలివరీ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా మహిళా బంధువులు జనచైతన్య ట్రస్ట్ సభ్యులను సంప్రదించగా వారు వెంటనే స్పందించి రక్తదాత కోడిమెల లక్ష్మణ్ తో మాట్లాడి హాస్పిటల్ దగ్గర దగ్గరికి తీసుకవచ్చి రక్తదానం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ప్రాణప్రయస్థితిలో ఉన్న వారిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయవచ్చున్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణతో డైరీ ఉత్పత్తి పెరుగుదల

### - జిల్లా పశువైద్య, సంవర్ధక అధికారి శ్రీనివాసరావు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గాలికుంటు వ్యాధి నివారణతో డైరీ ఉత్పత్తి పెరుగుదల అవుతుందని జిల్లా పశువైద్య, సంవర్ధక అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య మరియు పశు సంవర్ధకశాఖ వారి సహకారంతో సోమవారం పశు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఉత్పత్తి పెంచుకోవాలని, గాలికుంటు టీకాలు ప్రతి పశువుకూ వేయించుకోవడం ద్వారా గాలికుంటు నివారత దేశంగా ప్రకటించబడితే, మన డైరీ ఉత్పత్తులకు విలువ పెరుగుతుందని, తద్వారా పాడి రైతులు లాభాలు పొందవచ్చని తెలియజేశారు. ఈ శిబిరంలో 28 ఎదకు రాని, 18 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులని నిపుణులు అయిన పశు వైద్యులచే పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. అలాగే 148 పశువులకి గాలికుంటు నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతారం పశు వైద్యాదికారి ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, పెన్ పహాడ్ పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న, గడ్డిపల్లి పశు వైద్యాదికారిణి జయసుధ, విఎల్ఓ షేక్ సత్తార్, గోపాలమిత్రలు వెంకన్న, మహబూబ్ అలీ, సైదులు, సైదయ్య పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1994- 95 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని సోమవారం స్థానిక వై జె ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి పూజ నిర్వహించారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్, అధ్యక్ష, కార్యదర్శులు బుంగపట్ల యాకయ్య, చేపూరి హైమావతి, సభ్యులు కృష్ణ, ఆంజనేయులు, రామలింగం, శ్రీను, నర్సింహా, రమేష్ పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి యోజనను సద్వినియోగం చేసుకోవాలి

### పోస్టల్ ఇన్స్‌పెక్టర్ గౌని సురేష్ గౌడ్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పోస్టల్ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లలకు అందిస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ గౌడ్ అన్నారు సోమవారం మండల పరిధిలోని లింగాల, గరిడేపల్లి సబ్ ఆఫీస్ పరిధిలోని మేడారం గ్రామాలోని బ్రాంచి తపాలా కార్యాలయాలను తనిఖీ చేసి మాట్లాడారు అప్పుడే పుట్టిన బాలికల నుండి పది సంవత్సరాల లోపు బాలికలకు ఈ సుకన్య సమృద్ధి యోజన పథకం వరం లాంటిదని అన్నారు ఈ ఖాతాలో మినిమం రూ.250లతో ప్రారంభించ వచ్చని సంవత్సరానికి 1,50,000 వరకు జమ చేయవచ్చని తెలిపారు 8.2% చక్ర వడ్డీ లభిస్తుందన్నారు అప్పుడే పుట్టిన బాలికలకు ఖాతా ప్రారంభిస్తే 15 సంవత్సరాలు చెల్లించిన తర్వాత ఆరు సంవత్సరాలు నిల్వ ఉంచినట్లయితే బాలిక 21వ సంవత్సరానికి ఇందులో జమ చేసిన అమౌంట్ కు మెచ్యూరిటీ లభిస్తుందని తెలిపారు అదేవిధంగా వారి చదువుల కోసం 18వ సంవత్సరం డిపాజిట్ చేసిన అమౌంట్ నుండి సగం అమౌంట్ను డ్రా చేసుకోవచ్చని తెలిపారు నెలకు వెయ్యి రూపాయలు చెల్లించిన ఖాతాదారులకు మొత్తం చెల్లించిన అమౌంటు లక్షా 80 వేలు కాగా ప్రభుత్వం అందించే వడ్డీ 3లక్షల 74 వేల 613 రూపాయలు కలిపి 5 లక్షల 54 వేల 613 రూపాయలు మెచ్యూరిటీ నాటికి అమౌంట్ చేతికి అందుతుందని ఆడపిల్లల వివాహానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ఆడపిల్లలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని వెంటనే దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో ప్రారంభించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిపిఎంలు పెండం తిరపయ్య, చవగాని రాంబాబు, చలిగంటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..

## నారాయణపురం మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం (మేజర్‌న్యూస్)ః సంస్థాన్ నారాయణపురం మండల మాదిగ జర్నలిస్టు ఫోరం(కఒఊ) కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా చింతకింది సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా సిరిపంగి బాలరాజు, ఉపాధ్యక్షులుగా ఉప్పలపల్లి బాలు, గౌరవాధ్యక్షులుగా వలిగోండ యాదయ్య, సహాయ కార్యదర్శిగా అనిల్, కోశాధికారిగా కురుమతి రమేష్ ను ఎన్నుకున్నారు. మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ హాజరై నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కలకొండ సంజీవ, రేవనపల్లి బుగ్గరాములు, వలిగొండ మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర ఇవ్వాలి



శాలిగౌరారం : రైతు పండించిన ప్రతి గింజకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. సోమవారం శాలిగౌరారం సిపిఐ (ఎం) మండల మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలలో ధాన్యం పోసిన కొనుగోలు చేస్తలేరని అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందల ప్రమీల, హాజరయ్యారు. సిపిఐ ఎం నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని మండలం కేంద్రంలో ర్యాలీ తీసి ఈ సభను విజయవంతం చేసినారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చల కాని మల్లయ్య నాయకులు మక్కా బుచ్చి రాములు తెలుకుంట్ల జగన్ కారింగుల వెంకన్న ఎర్ర రమేష్ గుడిపల్లి రాంరెడ్డి డెంకా ల లింగయ్య సిర్పంగి అంజిలు పాల్గొన్నారు.

# దోటి నరసింహకు నివాళులర్పించిన నాగులవంచ తిరుపతిరావు



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన దోటి నరసింహ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. సోమవారం గుర్రంపోడు మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగులవంచ తిరుపతి రావు చామలేడు గ్రామానికి వెళ్లి దోటి నరసింహ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు షేక్ సిరాజ్,ఆవుల కృష్ణ యాదవ్,మేడి లింగయ్య, ఆవుల కుమార్ యాదవ్, వనమాల మహేందర్,సుధాకర్, ఆవుల మహేష్ యాదవ్,షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

## అడిషనల్ కలెక్టర్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. మోత్కూర్ మార్కెట్ యార్డ్‌లో సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న వడ్ల కొనుగోలు కేంద్రంతోపాటు, పాటిమట్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, పరమేశ్వర రైస్ మిల్లును సందర్శించారు. వరి ధాన్యమును పరిశీలించారు. కాంటాల తీరును అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కాంటాలను పూర్తి చేసి ధాన్యమును మిల్లులకు పంపాలని తెలిపారు. స్థానికంగా రైస్ మిల్లులను కేటాయించకపోవడంతో భువనగిరి ఏఎంసీ గోదాంకు ధాన్యమును తరలించాల్సిందిగా తెలిపారు. రవాణా తదితర సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట తహశీల్దార్ రాంప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మానిటరింగ్ అధికారి శ్యాం కుమార్, ఏ ఓ కీర్తి, ఏపిఎం వెంకటేశ్వర్లు, నాణ్యత పరిశీలన అధికారి గోపీనాథ్, సీఈఓ వరలక్ష్మి, మార్కెట్ సూపర్ వైజర్ శివ, శ్రీకాంత్, ఇన్ ఛార్జ్ కిషన్ రావు, సురేష్, మధుసూదన్ రెడ్డి, సుంకయ్య, నర్సింహా తదితరులు ఉన్నారు.

# పైప్ లైన్ నిర్మాణ పనుల ప్రారంభం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా మంజూరైన నీటి పైపు లైను నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. హైస్కూల్ నుండి ఇంద్రానగర్ వరకు 4.5 కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణం మంజూరు లో భాగంగా, హైస్కూల్ నుండి టీ వరల్డ్ వరకు 1.5 కిలోమీటర్లు, 300 ఎంఎండిఐ పైపు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ వెంకటయ్య, ఏఐ సురేష్, డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, వేణు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే



దామరచర్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని బొత్తలపాలెం పంచాయితీ కార్యదర్శి చందర్ తెలియజేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు లబ్ది చేకూరాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని, అందులో భాగంగా ప్రతి అంశాన్ని క్షుణంగా రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

***తిరుమలగిరి సాగర్ :*** మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన



నాయకునితండాలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, కుల సమగ్ర ఇంటింటి సర్వేను ఏపిఎం నారాయణ పర్యవేక్షించారు. ఈ సంధర్బంగా ఏపిఎం నారాయణ మాట్లాడుతూ నాయకుని తండా లో సుమారు 400ఇండ్లు ఉన్నాయని, త్వరగా సర్వేను పూర్తి చేయాలనిన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, ఉపాధ్యాయులు పెరిక అంజయ్య, రామాచారి, గ్రామ నాయకులు నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్, ముని, ఛాంప్లా, శంకర్, దేవుల, తులచ, మంగ, తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇమ్యునేటర్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. గోడకొండ్ల గ్రామంలో అధికారులు యజమానులను అడిగి వివరాలు తీసుకున్నారు.



# బాధిత కుటుంబానికి రైతు బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

దేవరకొండ మండల పరిధిలోని బుడ్డొని తండా గ్రామానికి చెందిన నేనావత్ నర్య నాయక్ ఇటివల ప్రమాదవశాత్తు వాగులో పడి మరణించడంతో సోమవారం వారి కుటుంబానికి ఆదుకోవడం కోసం ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి మంజూరైన 5 లక్షల రూ.ల చెక్కును బాధిత కుటుంబానికి అందించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, సీనియర్ నాయకులు శీరందాస్ కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీటీసి సీత్య నాయక్,మాజి సర్పంచ్ ఆంజయ్య,మోహన్,ఉప సర్పంచ్ మహేందర్ నాయక్,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్,తహసీల్దార్ సంతోష్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన రాత్లవత్ సునీతకి ఆర్థిక సహాయం

దేవరకొండ మండలం ముదిగొండ గ్రామం మటిక తండా కి చెందిన నిరుపేద విద్యార్థి ఎంబిబిఎస్ సిటు సాధించిన రాత్లవత్ సునీతకి చదువుల ఖర్చుల నిమిత్తం 50,000/- వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎంబిబిఎస్ సీటు సాధించిన సునీతకు అభినందించారు. ప్రతి పేద విద్యార్థికి తాను ఎల్లపుడు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. బాగా చదువుకొని మన ప్రాంతానికి మంచి పేరు తీసుకోరావాలన్నారు.

# జాతీయ మైనార్టీ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

దేవరకొండ మండలం కొండభిమనపల్లి గ్రామ పరిధిలోని దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాల(బాలుర)లో నిర్వహించిన జాతీయ మైనార్టీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ: మొదటి ఎడ్యుకేషనల్ మినిస్టర్ చేసిన గౌరవనీయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం రోజు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ డేగా జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి అనీ, ఈ ఒక్క మైనారిటీ విద్యార్థుల కొరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల మరియు పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు ఒక్కో విద్యార్థికి ఒక సంవత్సరానికి లక్ష 19 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత విద్యను అందించి ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరి వారి యొక్క తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చువలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థికి మంచి విద్యను అందించాలని భావనతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేద విద్యార్థి కొరకు ప్రత్యేక చొరవతో ఉన్నత విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆధునిక విద్యకు మౌలానా అబుల్ కలాం గారు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 11 సంవత్సరాల పాటు విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా గారు దేశానికి అత్యుత్తమ విద్యా విధానాన్ని అందించారని చెప్పారు. హిందూ ముస్లింల మధ్య విభజన రాజకీయాలు దేశానికి నష్టం చేకూర్చుతుందని, అలాంటివి దేశాన్ని బలహీనపరిచే చర్యలుగా వివరించారు. తమ ప్రభుత్వంలో మైనారిటీలకు తగిన ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మైనార్టీ నాయకులు ఖాభీర్, ఉప సర్పంచ్ మహేందర్ నాయక్,యువ నాయకులు సుభాష్ నాయక్, విష్ణుమూర్తి,ప్రిన్సిపాల్ అశోక్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం నల్గొండ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పట్టికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఉన్నదని అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం నల్గొండ జిల్లా ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నదని నల్గొండ ఫోరం అధ్యక్షుడు ఖాసీం, జిల్లా కార్యదర్శి జి.సతీష్ తెలిపారు.